## క్లుప్తంగా

### ఎంఈఓకు ఫిర్యాదు



**కల్వకుర్తిరూరల్:** మండలంలోని తర్నికల్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గురుమూర్తిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ, విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఈఓ బాసూనాయక్‌కు ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుడు నిత్యం విద్యార్థులను కొడుతున్నాడని పాఠశాలకు వెళ్లేందుకు భయపడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయుడిని ఎన్నిసార్లు హెచ్చరించినా మార్పు రాలేదని ఎంఈఓకు వివరించారు. ఎస్‌ఎంసీ చైర్మన్ సుగుణాచారి, షరీఫ్, చెన్నయ్య, సురేష్‌గౌడ్, జహంగీర్ తదితరులు ఉన్నారు.

### అర్హులందరికీ రుణాలు ఇవ్వాలి



**నాగర్‌కర్నూల్ రూరల్:** ఇటీవల రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న కులవృత్తులందరికి రూ.లక్ష ఇవ్వాలని రజక సంఘం రాష్ట్ర నాయకుడు గోపిరజక, నడిమింటి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థికసాయం అందించాలన్నారు. నియోజకవర్గానికి 300 చొప్పున ఇస్తే గ్రామానికి ఒకరు లేదా ఇద్దరు మాత్రమే లబ్ధిపొందే అవకాశం ఉందన్నారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాజుల ఆంజనేయులు మాట్లాడుతూ రజకులకు సరైన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర కోఆర్డినేటర్ ఇటిక్యాల బండలయ్య, సంఘం నాయకులు సురేష్, సందరాజు సుధాకర్, ఎం భీముడు, కె వెంకటేష్, రాజు, బాల్‌చంద్రీ, అర్జున్, గోవింద్, రవి, గుడిపల్లి మల్లేస్, జి వెంకటేష్ పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత

**కొల్లాపూర్:** పట్టణంలోని నాల్గో వార్డులో కొన్ని నెలల కిందట విద్యుదాఘాతంతో దుర్గ మృతి చెందింది. విద్యుత్ శాఖ నుంచి రూ.5 లక్షలు మంజూరయ్యాయి. దీంతో బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి శుక్రవారం చెక్కు అందజేశారు. అదేవిధంగా అనారోగ్యంతో పారిశుద్ధ్య కార్మికుడు శీలం వెంకటస్వామి మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని మున్సిపల్ కమిషనర్ రాజయ్య పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పసుపుల కృష్ణ, తదితరులు ఉన్నారు.

**చారకొండ:** మండలంలోని అగ్రహారం తండాలో ఇటీవల నేనావత్ మధు అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం మృతుని కుటుంబాన్ని సర్పంచ్ ప్రశాంత్ నాయక్ పరామర్శించి, రూ. 7500 ల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఉప సర్పంచ్ రూప్‌సింగ్, మాజీ సర్పంచ్ హరిలాల్, వార్డు సభ్యులు, గ్రామస్తులు ఉన్నారు.

### బీజేపీలో చేరిక

**కొల్లాపూర్:** నియోజకవర్గంలోని చిన్నంబావి మండలం వెల్టూరు గ్రామానికి చెందిన పలువురు శుక్రవారం జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రావు సమక్షంలో చేశారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు.

### ధరలను నియంత్రించాలి

**నాగర్‌కర్నూల్‌రూరల్:** నిత్యావసర, కూరగాయల ధరలు నియంత్రించాలని ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి కంది కొండ గీత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలే టమాటను సబ్సిడీపై చౌక ధరల దుకాణాల్లో విక్రయిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధరలను నియంత్రించాలని కోరారు. ఐద్వా ఉపాధ్యక్షురాలు శ్రీలక్ష్మీ, సహాయ కార్యదర్శి సునీత, జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### శాకాంబరిదేవిగా అమ్మవారు

**అచ్చంపేట రూరల్:** పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో ఆషాడమాసం సందర్భంగా శుక్రవారం వాసవీమాత అమ్మవారిని శాకాంబరిదేవిగా అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బంధం విశ్వేశ్వర్‌నాథ్, విజయ్‌కుమార్, భరత్‌కుమార్, కొరివి శేఖర్, భక్తులు పాల్గొన్నారు.

### ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మతు

**వెల్దండ:** మండలంలోని కుప్పగండ్ల గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో శుక్రవారం ట్రాన్స్‌ఫార్మర్లను బిగించారు. అదే విధంగా రాచూర్ సబ్‌స్టేషన్ మరమ్మతు చేసి రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఏఈ సూర్యం, రాంచందర్‌నాయక్, సిబ్బంది ఉన్నారు.

# కార్మికుల వినూత్న నిరసన



కొల్లాపూర్‌లో..



ఊర్కొండలో మోకాళ్లపై కూర్చొని నిరసన తెలుపుతున్న కార్మికులు

**తాడూరు:** మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం 9వ రోజుకు చేరుకుంది. సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాశన్న, బాలయ్య, వెంకటయ్య, సుబ్బయ్య, కృష్ణయ్య, చంద్రయ్యలు పాల్గొన్నారు.

**బల్మూర్:** మండల కేంద్రం బల్మూర్‌లో గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె శిబిరాన్ని శుక్రవారం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్ సందర్శించి మద్దతు తెలిపారు. కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే ప్రగతిభవన్ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల అధ్యక్షుడు శంకర్, పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు శివ, కొండయ్య, రాజు, బొందయ్య, పర్వతాలు, పాల్గొన్నారు.

**కోడేరు:** మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు వినూత్నంగా నిరసన తెలిపారు. సమ్మెలో అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమంలో సాయిబాబు, కృష్ణయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

**పెంట్లవెల్లి:** మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్, నాయకులు వారికి మద్దతు తెలిపారు. నరేష్, నాగరాజు, పాపిరెడ్డి, పాల్గొన్నారు.

**తెలకపల్లి:** మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో పంచాయతీ కార్మికులకు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు పాల్గొని మద్దతు తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు మహేష్, చింతకుంట్ల వెంకటయ్య, సైదులు, మైసమ్మ, అక్కమ్మ, బాలకిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

**కొల్లాపూర్:** గ్రామ పంచాయితీ కార్మికులు చేపట్టిన సమ్మె కొల్లాపూర్‌లో 9వ రోజు కొనసాగింది. కళ్లకు గంతలు కట్టుకొని కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్, నాయకులు ఉన్నారు.

**ఉప్పునుంతల:** మండల కేంద్రమైన ఉప్పునుంతలలోని పోచమ్మ చౌరస్తా వద్ద కార్మికులు బైఠాయించి సమ్మె కొనసాగించారు. సుల్తాన్, హబీబ్, బీమయ్య, రాధకృష్ణ, లాలగౌడ్, వెంకటయ్య, సుగుణ, ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

**అమ్రాబాద్:** మండల కేంద్రంలో కొనసాగుతున్న గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మె శిబిరాన్ని శుక్రవారం డీఎల్‌పీఓ వెంకటయ్య సందర్శించారు.

**ఊర్కొండ:** పంచాయతీ కార్మికుల సమ్మెకు బీజేపీ ఎస్సీ మోర్చా, సీఐటీయూ, కేవీపీఎస్ సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బి.ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లె జగన్ మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదన్నారు. పంచాయతీ కార్మికులు మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. కార్యమంలో బీజేపీ మోర్చా మండల అధ్యక్షుడు శివ, బీజేపీ సీనియర్ నాయకులు బ్రహ్మచారి, గోపాల్, శంకర్, కేవీపీఎస్ నాయకులు పరశురాములు, సత్యనారాయణ, ఆంజనేయులు, సంజన్న, వెంకటయ్య, బాలయ్య, ఎల్లమ్మ, చంద్రయ్య, వెంకటమ్మ, మాలమ్మ, జంగయ్య, సిపి రాములు, కొమ్ము జంగయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాల అభివృద్ధిపై నిర్లక్ష్యం చేయొద్దు

**అమ్రాబాద్:** గ్రామాల అభివృద్ధిపై నిర్లక్షం చేయొద్దని డీఎల్‌పీఓ వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన అమ్రాబాద్, జంగంరెడ్డిపల్లి, కల్ములోనిపల్లి, తెలుగుపల్లి గ్రామాలను ఆయన సందర్శించి ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహిస్తున్న కమ్యూనిటీ సోక్‌పిట్లను, డంపింగ్‌యార్డులను పరిశీలించారు. గ్రామ పంచాయతీలల్లో పలు రికార్డులు తనిఖీ చేశారు.

**నిర్లక్ష్యం చేసిన వారికి మెమోలు**

మండలంలోని తెలుగుపల్లి గ్రామంలో కమ్యూనిటీ సోక్‌పిట్ల పనులపై నిర్లక్ష్యం చేసిన పంచాయతీ కార్యదర్శి రమేష్, టెక్నికల్ అసిస్టెంట్‌కు మెమో జారీ చేశారు. రెండు రోజుల్లోగా కమ్యూనిటీ సోప్‌పిట్ల పని పూర్తి చేయక పోతే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

### ఉపాధ్యాయులకు ప్రత్యేక సమావేశం

**వెల్దండ:** మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో శుక్రవారం ఉపాధ్యాయులకు నిర్వహించిన ప్రత్యేక సమావేశం ఇన్‌చార్జ్ ఎంఈఓ శంకర్‌నాయక్ మాట్లాడారు. సాధారణ ఎన్నికల దృష్ట్యా వ్యక్తిగత సమాచారం అందించాలన్నారు. పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులందరు ఫాంలను పూర్తి చేసి రెండు రోజుల్లో అందించాలన్నారు. ఎన్నికల అనుభావాలు, సొంత గ్రామాలు, మండలాలు తదితర చిరునామా వివరాలను పూర్తి చేయాలని సూచించారు. క్లస్టర్ హెచ్‌హెంలు అంజయ్య, రాజశేఖర్, రామారావు, నర్సింహ్మా, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు ఉన్నారు.

### భూమిపూజ

**కల్వకుర్తి:** మున్సిపాలిటీ పరిధిలోని వడ్డెర బస్తీ 1వ వార్డులో శుక్రవారం మురుగు కాలువ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలునాయక్, సూర్యప్రకాశ్‌రావు, కమిషనర్ అశ్రిత్ కుమార్, ఏఈ శివకృష్ణ, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### సంస్థ అభివృద్ధే ధ్యేయం

**దోమలపెంట:** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక యూనియన్ అభివృద్ధే ధ్యేయమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోదూరి ప్రకాష్ అన్నారు. ఈగలపెంటలోని జెన్‌కో కాలనీలో నిర్వహించిన యూనియన్ సర్వ సభ్య సమావేశానికి ఆయన హాజరయ్యారు. రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో మన యూనియన్ ఉందన్నారు. యూనియన్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ సీహెచ్.రమేష్, జెన్‌కో విభాగం రాష్ట్ర ప్రెసిడెంట్ ఇ.రఘోత్తం, అసిస్టెంట్ సెక్రెటరి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాఘవేంద్రరెడ్డి, రీజియన్ నాయకులు ఎస్‌కే బాషా రాము, తిరుపతయ్య, బిక్కులాల్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### సమయ పాలన పాటించాలి

**లింగాల:** సమయ పాలన పాటిస్తూ పాఠశాలలను సక్రమంగా నిర్వహించాలని మండల విద్యాధికారి చంద్రుడు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం ఎమ్మార్సీలో పాఠశాలల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల నిర్వహణపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మన ఊరు–మన బడి ద్వారా ప్రారంభమైన పనులను ఎంఈఓ పరిశీలించారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎంలు శేఖర్, తాహెర్‌పాషా, మండలంలోని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, ఎమ్మార్సీ సిబ్బంది సాయి, శ్రీనివాసులు, సీఆర్పీలు విష్ణు, హరిలాల్ పాల్గొన్నారు.

### బీఎస్పీ నాయకుల ఆందోళన

**బిజినేపల్లి:** ప్రాజెక్టుల పేరుతో బలవంతంగా రైతుల నుంచి తీసుకున్న భూములకు సరైన నష్ట పరిహారం చెల్లించకుండా అన్యాయం చేశారని ఆరోపిస్తూ బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పృథ్వీరాజ్ ఆరోపించారు. శుక్రవారం మండలంలోని వట్టెంలో నిర్వాసితులతో కలిసి బీఎస్పీ నాయకులు హైదరాబాద్ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ రాములుయాదవ్ సిబ్బందితో కలిసి వారిని ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని పోలిస్‌స్టేషన్‌కు తరలించారు.

### డీజిల్ దొంగల అప్పగింత

**నాగర్‌కర్నూల్ క్రైం:** వాహనాలను డీజిల్ దొంగతనానికి పాల్పడుతున్న నలుగురిని శుక్రవారం పోలీసులకు అప్పగించారు. స్థానికుల వివరాల ప్రకారం జిల్లా కేంద్రంలోని బస్‌డిపో ఎదుట పలు వాహనాలను నిలిపారు. గోపాల్‌పేటలకు చెందిన నలుగురు వ్యక్తులు వాహనాల నుంచి డీజిల్‌ను తీస్తుండగా వాహన యజమానులు గుర్తించారు. వారిని పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఎస్ఐ విజయ్‌కుమార్‌ను వివరణ కోరగా విచారణ చేస్తున్నట్లు తెలిపారు.

### మధ్యాహ్న భోజనం పరిశీలన



**తాడూరు:** మండలంలోని శిర్సవాడ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఎఫ్ఎల్ఎస్ నోడల్ అధికారి తిరుపతయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని నిర్వాహకులకు సూచించారు. తరగతి గదిలో విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన ప్రత్యేక శ్రద్ధ కనబర్చి విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేందుకు కృషి చేయాలని కోరారు.

### పాములను చంపొద్దు



**బిజినేపల్లి:** వర్షాకాలంలో కాలనీ, ఇళ్ల వద్ద పాములు కనిపిస్తే చంపొద్దని వృక్షశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సదాశివయ్య అన్నారు. శుక్రవారం తిమ్మాజీపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు విషసర్పాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్పించిన ప్రతి పామును చంపడం వలన పర్యావరణ సమతుల్యత దెబ్బ తింటుందని, అన్ని జీవులతో సమానంగా పాములకు కూడా జీవించే హక్కు ఉందన్నారు. పాములలో ఎక్కువగా విషం లేనివే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో రాహుల్, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇళ్ల స్థలాలు



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

**నాగర్‌కర్నూల్ రూరల్:** అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం మండల కార్యదర్శి జి అశోక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన గ్రామంలో పర్యటించి సమస్యలు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1997లో గ్రామంలోని పేదలకు 314 సర్వే నెంబర్‌లో 192 ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేశారని కాని ఆ స్థలాలు ఇప్పటికీ చూపించలేదని వాపోయారు. మంతటి, పెద్దముద్దునూరు గ్రామంలో ప్రభుత్వ స్థలాలు ఉన్నాయని అక్కడ పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సుభాష్, వెంకటేష్, శివకుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సంకల్ప రథయాత్రకు తరలిరావాలి



అచ్చంపేటలో మాట్లాడుతున్న గోపాల్‌నాయక్



తాడూరులో..

**అచ్చంపేట రూరల్:** కొత్త పింఛన్ విధానం రాష్ట్రంలో పని చేస్తున్న లక్షా 80 వేల ఉద్యోగులకు శాపంగా మారిందని వెంటనే పాత పింఛన్ విధానం అమలు చేయాలని టీఎస్ సీపీఎస్‌ఈయూ జిల్లా ఉపాధ్యక్షుడు గోపాల్‌నాయక్ కోరారు. శుక్రవారం పట్టణంలోని టీఎన్‌జీఓ భవనంలో ఆ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 17న జిల్లా కేంద్రంలో నిర్వహించే పాత పింఛన్ సాధన సంకల్పయాత్రకు సంబంధించి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నిర్వహించే సంకల్పయాత్రకు జిల్లాలోని ఉద్యోగ ఉపాధ్యాయులు భారీగా తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో జైపాల్‌నాయక్, కుమార్, హరికృష్ణ, రమేష్, మహేష్, రఘునాథ్‌రెడ్డి, హనుమ, సతీష్, జవహర్, లోకేష్, గోపి, రాజేష్, నరేష్, జానకిరాం, కిషన్ పాల్గొన్నారు.

**కొత్త పింఛన్ రద్దుతోనే న్యాయం**

**తెలకపల్లి:** కొత్త పింఛన్ రద్దుతోనే ఉద్యోగులకు న్యాయం జరుగుతుందని టీఎస్ పీపీఎస్ ఈయూ మండల అధ్యక్షుడు అజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు పాఠశాలల్లో పాత పింఛన్ సాధన సంకల్ప రథయాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయన విడుదల చేసి మాట్లాడారు. ఈ నెల 16న జోగులాంబ గద్వాల జిల్లా నుంచి యాత్ర ప్రారంభమవుతుందని 17న నాగర్‌కర్నూల్ జిల్లాకు చేరుకుంటుందని తెలిపారు. ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జైపాల్, మాలీదన్న, రవి, సంతోష్, శ్రీనివాసులు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**తాడూరు:** పాత పింఛన్ సాధన సంకల్ప రథయాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్లను టీఎస్ సీపీఎస్‌ఈయూ మండల కమిటీ ఆధ్వర్యంలో నాయకులు విడుదల చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు అంజయ్య, రాములు, సుధాకర్ పోస్టర్లను విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వాతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యం



బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

**తెలకపల్లి:** గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గడ్డంపల్లిలో అంతర్గత రోడ్డు నిర్మాణంతో పాటు కొల్లాపూర్ టీడబ్ల్యూ రోడ్డు నుంచి గడ్డంపల్లి గ్రామం వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.3 కోట్ల 60 లక్షలతో రోడ్లు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. మండలంలోని పెద్దూరు ఎంపీటీసీ మొగుతాల లింగమయ్యకు గురువారం పితృవియోగం కలిగింది. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి ఎంపీటీసీని పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో బైకాని శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ హనుమంతురావు, ఎంపీపీ కొమ్ము మధు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఈదుల నరేందర్‌రెడ్డి, కోట్ల శ్రీనివాసులు, పెద్దపల్లి బంగారయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల సంక్షేమం కోసం కృషి

**అచ్చంపేట రూరల్:** విద్యార్థుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని అచ్చంపేట ఎస్సీ బాలుర వసతిగృహ వార్డెన్ మల్లయ్య అన్నారు. ప్రభుత్వం నుండి సరఫరా అయిన నోట్‌బుక్స్, ఇతర వస్తువులను శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కల్గకుండా అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు.

### అధికార పార్టీ నాయకులు ధర్నా చేయడం సిగ్గుచేటు



**అచ్చంపేట రూరల్:** అధికార పార్టీ బీఆర్‌ఎస్ నాయకులు సబ్‌స్టేషన్ల ముందు ధర్నాలు చేయడం సిగ్గుచేటని డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల దృష్టి మరల్చడానికి మాత్రమే బీఆర్‌ఎస్ నాయకులు జిమ్మిక్కులు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలోనాయకులు పాల్గొన్నారు.

### పంటల వివరాలు నమోదు

**వెల్దండ:** రైతులు సాగుచేసిన పంటల వివరాలను నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి మంజుల పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చెర్కూర్, రాచూర్ గ్రామాల్లోని పంటల పొలాలను పరిశీలించారు. ఏఈఓలు, రైతులు తదితరులు ఉన్నారు.

### నల్లబెల్లం పట్టివేత

**అమ్రాబాద్:** మండల కేంద్రమైన పదర, ఇప్పలపల్లి రోడ్డు వెంట గురువారం ఎక్సైజ్ అధికారులు రూట్ వాచ్ నిర్వహించారు. ఇప్పలపల్లి సమీపంలో కారును తనిఖీ చేయగా 450 కిలోల నల్లబెల్లం, 50 కిలోల పటిక పట్టుబడిందని ఎక్సైజ్ ఎస్ఐలు బాలరాజు, సతీష్‌కుమార్‌లు తెలిపారు. కారు, బెల్లం, పటిక స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఇద్దరిపై కేసు నమోదైంది.

### వ్యక్తిగత శుభ్రతతో రోగాలు దూరం



**నాగర్‌కర్నూల్ క్రైం:** వ్యక్తిగత శుభ్రతతో రోగాలు దరిచేరవని అసిస్టెంట్ మలేరియా అధికారి ఆర్. శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నిర్వహిస్తున్న డ్రై డే –ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా మండలంలోని బొందలపల్లి, శ్రీపురం గ్రామాలతో పాటు పట్టణంలోని ఈదమ్మ గుడి కాలనీలో ఆరోగ్యంపై ఆయన అవగాహన కల్పించారు. దోమకాటుతో డెంగీ, మలేరియా, చికున్ గున్యా వ్యాధులు సోకుతాయని వివరించారు. కార్యక్రమంలో పెద్ద ముద్దునూరు వైద్యాధికారి డాక్టర్ నారాయణస్వామి, ఆరోగ్య పర్యవేక్షకులు కేశవులు, పర్వతాలు, ఆరోగ్య కార్యకర్తలు ఏ. రాజవర్ధన్ రెడ్డి, పి. శ్రీనివాసులు, అరుణ, అనూప, సరస్వతి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

**వెల్దండ:** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ స్వరూప పేర్కొన్నారు. శుక్రవారం అన్ని గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డ్రై డేను నిర్వహించారు. ఈ సందర్భంగా కుప్పగండ్లలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ స్వరూప మాట్లాడుతూ పరిసర ప్రాంతంలో మురుగు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల్లో ఏఎన్ఎంలు, సూపర్‌వైజర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

### సోక్‌పిట్లను పూర్తి చేయాలి

**మన్ననూర్:** ఉపాధి హామీ పథకం ద్వారా అమ్రాబాద్ మండలంలోని ప్రశాంతి నగర్, మన్ననూర్, కల్ములోనిపల్లి, జంగంరెడ్డిపల్లి గ్రామాలలో చేపట్టిన కమ్యూనిటీ సోక్‌పిట్‌లను మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) వెంకటయ్య శుక్రవారం పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కూడా కమ్యూనిటీ సోక్‌పిట్ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. మండలంలో ఇప్పటి వరకు సోక్‌పిట్‌లు నిర్మాణాలు చేపట్టని గ్రామాల్లో రెండు మూడు రోజుల్లో నిర్మాణం చేపట్టాలని అన్నారు.

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం



నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

**కందనూలు:** హామీల అమలులో ప్రభుత్వం విఫలం అయ్యిందని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జలాలు శివుడు అన్నారు. శుక్రవారం అర్హులైన దళితులందరికీ దళితబంధు ఇవ్వాలని కోరుతూ జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 1100 మంది దళితులకు రెండో విడత దళిత బంధు కింద రూ. పది లక్షల చొప్పున మంజూరు చేస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కాని నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఏ ఒక్కరికూడా దళితబంధు మంజూరుకాలేదని విమర్శించారు. దళితులకు ముఖ్యమంత్రి, మూడు ఎకరాల భూమి ఇస్తానని మోసం చేశారన్నారు. ముఖ్యమంత్రి దళితులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దళిత టౌన్ ఉపాధ్యక్షుడు బాబు, జిల్లా ఆఫీస్ సెక్రెటరీ చందు, టౌన్ అధ్యక్షుడు ఎలిమే రాము, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు విజేందర్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, శరత్ బాబు, ప్రమోద్ కుమార్, మేరె ఆంజనేయులు, రాజేశ్వర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, చిలుక రాము, పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిక



బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

**అచ్చంపేట రూరల్:** మండలంలోని హాజీపూర్‌లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 మంది కార్యకర్తలు ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. అంతకుముందు గ్రామంలో పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం మండలంలోని గుంపన్‌పల్లికి చెందిన కేతావత్ లస్కర్ ఇటీవల విద్యుదాఘాతంతో మృతిచెందాడు. విద్యుత్‌శాఖ ద్వారా మంజూరైన రూ. 5లక్షల చెక్కును బాధిత కుటుంబసభ్యులకు చెక్కు అందజేశారు. రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, విద్యుత్ శాఖ ఏఈ ఆంజనేయులు, మున్సిపల్ మాజీ చైర్మన్ తులసీరాం, రాజేశ్వర్‌రెడ్డి, లోక్యానాయక్, రతన్‌సింగ్ పాల్గొన్నారు.

**కొల్లాపూర్:** చిన్నంబావి మండలం పెద్ద దగడ ఉపసర్పంచ్ చిన్నకొండయ్య, వార్డు సభ్యులు బాలకృష్ణ, మైబూస్‌తోపాటు పలువురు నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

### ముగిసిన హజ్రత్ బాలే షహీద్ దర్గా ఉర్సు

**కందనూలు:** జిల్లా కేంద్రంలోని కేసరి సముద్రం చెరువు కట్టపై వెలిసిన హజ్రత్ బాలే షహీద్ రహమతుల్లా అలే ఉర్సు ఉత్సవాలు రెండు రోజులపాటు ఘనంగా కొనసాగాయి. శుక్రవారం దీపారాధనతో ఉత్సవాలు ముగిశాయి. గురువారం రాత్రి ఖాజీపుర వీధిలోని దర్గా ముతావల్లి మహమ్మద్ ఫయాజ్ నివాసం నుంచి గంధాన్ని ఊరేగించారు. భక్తులు చాదర్ల సమర్పణ, ఫాతేహా ఖానీ అనంతరం ఖవ్వాలి నిర్వహించారు. రెండు రోజులపాటు దర్గా వద్ద భక్తులకు అన్నదానం చేశారు.

### దర్గాలో ఎమ్మెల్సీ ప్రార్థనలు

**కల్వకుర్తి:** పట్టణంలోని దర్గాలో నిర్వహిస్తున్న ఉర్సు ఉత్సవాల్లో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పట్టణంలో మృతిచెందిన రవూఫ్, అబ్దుల్ కుటుంబాలను పరామర్శించి నివాళులర్పించారు.

### పోడు గిరిజన రైతులకు పట్టాలు

**కొల్లాపూర్ రూరల్:** జిల్లా వ్యాప్తంగా పోడు భూములు సాగు చేసుకుంటున్న అర్హులైన గిరిజన రైతులకు ప్రభుత్వం వెంటనే పట్టాలివ్వాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు శక్రనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని నార్లాపూర్ చెంచుగూడెంలో ఆయన పోడు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా అర్హులకు పట్టాలు అందలేదన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే వారికి పట్టాలివ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చెంచు రైతులు ఉన్నారు.